## నేపథ్యం

మట్టి పరీక్ష ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం ప్రపంచవ్యాప్తంగా శాస్త్రీయంగా గుర్తింపు పొందిన విధానం. ఇది అవసరానికి తక్కువగా, ఎక్కువగా లేదా అసమతుల్యంగా ఎరువులు వాడకుండా నివారిస్తుంది. మట్టి పరీక్ష-పంట ప్రతిస్పందన (STCR) మరియు ఆశించిన దిగుబడి విధానం ద్వారా నేలలోని పోషక స్థితిని పరిగణనలోకి తీసుకుని, నిర్దిష్ట దిగుబడిని సాధించేందుకు అవసరమైన ఎరువుల మోతాదును ఖచ్చితంగా నిర్ణయించవచ్చు.

ఫ్లూ క్యూర్డ్ వర్జీనియా (FCV) పొగాకు నాణ్యత ప్రధానంగా ఎగుమతి మార్కెట్ అవసరాలపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా నత్రజని (N) మరియు పొటాషియం (K) వంటి పోషకాల సమతుల్య వినియోగం అత్యంత కీలకం. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఉత్తర తేలిక నేలలలో ఎఫ్సివి పొగాకు పంటకు నిర్దిష్ట దిగుబడి సాధన కోసం అభివృద్ధి చేసిన STCR ఆధారిత ఎరువుల సిఫార్సు సూత్రాలను ఉపయోగించి, ప్రదేశానుకూలమైన మరియు సమతుల్య ఎరువుల సిఫార్సులను అందించేందుకు ద్విభాషా (తెలుగు & ఆంగ్లం) ఆండ్రాయిడ్ మొబైల్ యాప్ రూపొందించబడింది. ఈ యాప్ ను ఉపయోగించి, రైతులు తమ మట్టి పరీక్షా విలువల ఆధారంగా కావలసిన దిగుబడిని పొందడానికి అవసరమైన ఎరువుల సిఫార్సులను పొందవచ్చు.

## ఉత్తర తేలిక నేలల కోసం ఎరువుల సిఫార్సు మొబైల్ యాప్

- యాప్ యొక్క ప్రధాన పేజీలో (Home Page) హోమ్ (Home), అడ్మిన్ (Admin), ప్రారంభం (Start), సంప్రదించండి (Contact) మరియు సహాయం (Help) అనే అంశాలు ఉంటాయి.








- రైతులు లేదా వినియోగదారులు ఎరువుల సిఫార్సులను పొందడానికి "ప్రారంభం (Start)" ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలి.
- ఈ ఆప్షన్‌ను ఎంచుకున్న తర్వాత "మీ భాషను ఎంచుకోండి" అనే శీర్షికతో కూడిన కొత్త తెర (Screen) కనబడుతుంది. ఇందులో "ఆంగ్లం (English)" మరియు "తెలుగు (Telugu)" అనే రెండు భాషా ఎంపికలు అందుబాటులో ఉంటాయి. వినియోగదారు తనకు అనుకూలమైన భాషను ఎంచుకుని అవసరమైన సమాచారాన్ని నమోదు చేయవచ్చు.
- డేటా నమోదు పత్రం (Data Entry Sheet) రెండు ఉపవిభాగాలను కలిగి ఉంటుంది.
- రైతు సమాచారం (Farmer Information) & మట్టి పరీక్ష వివరాలు (Soil Test Data)
- రైతు సమాచారం విభాగంలో క్రింది వివరాలను నమోదు చేయాలి:
  - గ్రామం
  - పొగాకు బోర్డు సాగుదారుల నమోదు సంఖ్య
  - ఎఫ్సివి పొగాకు ఉత్పత్తి మండలం
  - వేలం వేదిక
- మట్టి పరీక్ష వివరాలు విభాగంలో క్రింది అంశాలను నమోదు చేయాలి:
  - సేంద్రీయ కర్బనము
  - లభ్య నత్రజని
  - లభ్య భాస్వరం
  - లభ్య పొటాషియం
  - నిర్దిష్ట దిగుబడి లక్ష్యం




- రైతు ఎఫ్‌సివి పొగాకు ఉత్పత్తి మండలం మరియు వేలం వేదిక పేర్లను అందుబాటులో ఉన్న జాబితా నుండి ఎంపిక చేసుకోవాలి. డ్రాప్‌డౌన్ మెను నుండి అవసరమైన విలువలను ఎంచుకుని, మిగిలిన అన్ని అంశాలకు సంబంధించిన విలువలను నమోదు చేయాలి
- దిగుబడి లక్ష్యం విభాగంలో రైతు ఆశించే నిర్దిష్ట దిగుబడికి సంబంధించిన వివిధ విలువలు అందుబాటులో ఉంటాయి. రైతు తనకు కావలసిన దిగుబడి లక్ష్యాన్ని డ్రాప్‌డౌన్ మెను నుండి ఎంపిక చేసుకుని 'Submit' బటన్‌ను నొక్కాలి. సమర్పించిన వెంటనే ఎంపిక చేసిన దిగుబడి లక్ష్యానికి అనుగుణంగా ఎరువుల సిఫార్సు నివేదిక రూపొందించబడుతుంది.
- రూపొందిన నివేదికను PDF రూపంలో డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించబడింది. అదేవిధంగా, అవసరమైతే నివేదికను ముద్రిత ప్రతిగా కూడా పొందవచ్చు.
- 'సంప్రదించండి' Option ద్వారా ఈ అనువర్తనానికి సంబంధించిన సందేహాలు లేదా సాంకేతిక సమస్యల పరిష్కారానికి సంప్రదించవలసిన సభ్యుల వివరాలు ప్రదర్శించబడతాయి.
- 'సహాయం' Option ద్వారా ఉపయోగించే విధానానికి సంబంధించిన దశల వారీ సూచనలు అందుబాటులో ఉంటాయి.

## ముఖ్య విశేషాలు

- ఈ యాప్ రైతులకు సులభంగా అర్థమయ్యే విధంగా రూపొందించబడినది. ఇది మెను ఆధారిత మరియు వినియోగదారులకు అనుకూలమైనది. రైతులు మరియు పరిశోధకులు సులభంగా ఉపయోగించుకునేందుకు దీనిని తెలుగు మరియు ఆంగ్ల భాషలలో అభివృద్ధి చేయబడింది.
- ఉత్తర తేలిక నేలల ప్రాంతానికి చెందిన రైతులు తమ పొలాల మట్టి పరీక్ష విలువలను ఉపయోగించి, పొగాకు పంటకు కావలసిన మరియు సమతుల్యమైన ఎరువుల సిఫార్సులను పొందవచ్చు. మట్టి పరీక్ష ఫలితాలు మరియు రైతు ఎంపిక చేసిన దిగుబడి లక్ష్యాన్ని ఆధారంగా చేసుకొని ఎరువుల సిఫార్సు నివేదిక రూపొందించబడుతుంది.
- ఈ యాప్ శాస్త్రీయ మరియు సమతుల్య ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించి, పొగాకు పంట దిగుబడి మరియు నాణ్యతను మెరుగుపరచడంలో రైతులకు సహాయపడుతుంది.


## యాప్‌ను ఇన్‌స్టాల్ చేసే విధానం

- వెబ్ బ్రౌజర్‌లో play.google.com ను తెరవాలి
- NLS - Fertilizer Recommendation అని శోధించండి
- ICAR-NIRCA లోగోతో కనిపించే యాప్‌ను ఎంచుకోండి
- NLS - Fertilizer Recommendation” పై క్లిక్ చేసినప్పుడు, అనువర్తనానికి సంబంధించిన వివరణ, నమూనా చిత్రాలు (Snapshots) మరియు Install ఎంపికతో కూడిన కొత్త తెర కనిపిస్తుంది
- Install ఎంపికపై క్లిక్ చేయడం ద్వారా యాప్‌ను మొబైల్ ఫోన్‌లో ఉపయోగించండి.

## ఉపయోగాలు

- ఈ మొబైల్ యాప్‌ను రైతులు, వ్యవసాయ విస్తరణ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం, నిపుణులు, పరిశోధకులు, అధ్యాపకులు, స్వచ్ఛంద సంస్థలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, వ్యవసాయ ఉత్పాదకాల విక్రేతలు, వ్యవసాయ పారిశ్రామికవేత్తలు, సలహాదారులు మరియు వ్యవసాయ రంగంలోని క్షేత్రస్థాయి విస్తరణ కార్యక్రమాలలో పాల్గొనే వారందరూ గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించుకోవచ్చు.





NNN
NIRCA
NUTRIENT NAVIGATOR

## యాప్ యొక్క వెబ్ చిరునామా (URL)

https://play.google.com/store/apps/details?idR=com.nirca.nls&pli=1

Scan to Install the App


**Authors**

H. Ravisankar, L.K. Prasad,
M. Sheshu Madhav, J. Poorna Bindu,
B. Hema and E. Prashanth Varma





Published by

**Dr. M. Sheshu Madhav**
Director
ICAR-National Institute for Research on Commercial Agriculture
Rajahmundry -533 105, Andhra Pradesh, India
Phone: 0883-2448995; Website: https://nirca.org.in

Word Process & Design: Md. Elias


Folder ICAR-NIRCA 03/2026

# SOIL TEST BASED FERTILIZER RECOMMENDATION SYSTEM

## FOR A TARGETED YIELD IN FCV TOBACCO

## NORTHERN LIGHT SOILS REGION

## ఉత్తర కోస్తా తేలిక నేల వర్జీనియా పొగాకు పంటకు భూసార పరీక్ష ఆధారిత ఎరువుల సిఫార్సు

Home   Admin   Start   Contact   Help